

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
Sandesh Media House pvt Ltd




## రాకెట్ వేగంతో ప్రగతి పథంలో దుసుకుపోతున్న

# నవీన భారత్

**జూన్ నుంచి ఎన్డీయే హ్యాట్రిక్ హయాం మొదలు కాబోతోంది**

**పదేళ్ల కమలం పాలనలో దేశం పెద్ద ముందడుగు వేసిందన్న నరేంద్ర మోదీ**





ప్రపంచ దేశాలన్నీ భారత నాయకత్వాన్ని కోరుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. అన్ని రంగాల్లోనూ మన దేశం ప్రపంచ దేశాలను వెనక్కి నెట్టి ముందుకు దూసుకుపోతోందన్నారాయన. కేవలం పదేళ్లలోనే భారతీయుల మైండ్ సెట్ మార్చడం ద్వారా దేశ ముఖచిత్రాన్ని అద్భుతంగా మార్చగలిగామని ఆయన చెప్పుకొచ్చారు. ఓ ప్రైవేటు మీడియా ఏర్పాటు చేసిన సమ్మిట్ లో పాల్గొన్న నరేంద్ర మోదీ భారత దేశ ఆలోచనల గురించి అద్భుతమైన ప్రసంగం చేశారు. పదేళ్ల క్రితం ఉన్న పాలకుల ఆలోచనలు విధానాలు ఒకలా ఉంటే 2014 నుండి దేశం శరవేగంగా పరుగులు పెట్టడం నేర్చుకుందని అది గత పదేళ్లలో తమ ప్రభుత్వం తీసుకున్ని నిర్ణయాలు విధానాలే కారణమన్నారు మోదీ.‘ గతంలో అవినీతి, కుటుంబ పాలన, పక్షపాత ధోరణులతో పాలకులు దేశాన్ని భ్రష్టు పట్టించారని మోదీ దుయ్యబట్టారు. తాము అధికారంలోకి రావడంతోనే మొత్తం వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేశామన్నారు.





# ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించబోతోంది

2014కి ముందు ఉన్న వ్యవస్థలు, ఆఫీసులు, ఫైళ్లే ఇప్పుడూ ఉన్నాయి. కానీ గతంలో ఏ పనీ ముందుకు సాగేది కాదు. దశాబ్దాల తరబడి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండేది. మేం వచ్చాక ప్రతీ పనీ శరవేగంగా జరుగుతోంది. కళ్లముందే పెద్ద పెద్ద ప్రాజెక్టులు పూర్తి అవుతున్నాయి. వెను వెంటనే అవి జాతికి అంకితం అవుతున్నాయి. పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక్క పైసా కూడా వృధాపోవడం లేదు..ప్రతీ పైసా సద్వినియోగం అవుతోంది. అది కూడా పారదర్శకంగా సాగుతోంది అందుకే దేశం ప్రగతి పథంలో పెద్ద ముందడుగు వేయగలిగింది అన్నారు నరేంద్ర మోదీ. వచ్చే జూన్ నుంచి కేంద్రంలో ఎన్డీయే మూడో దఫా పాలన మొదలు కాబోతోందని ఎన్నికలకు ముందే మోదీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న అయిదేళ్ల పాలనలో భారత దేశాన్ని ప్రపంచ దేశాలు అసూయపడే రీతిలో అభివృద్ధి చేస్తామన్నారు మోదీ.




ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది






# నాటి పాలకులు భారతీయులను తక్కువగా అంచనా వేశారు


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




మేం వచ్చాక వారి నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించాం గతంలో దేశాన్ని పాలించిన పాలకులంతా భారతీయులను చాలా తక్కువగా అంచనా వేశారని మోదీ ఆరోపించారు. పదేళ్ల పాలనలో తాము తెచ్చిన విప్లవాత్మక మార్పులు దేశాన్ని పరుగులు పెట్టిస్తున్నాయన్నారు. కేవలం పదేళ్ల వ్యవధిలోనే భారత్ ప్రపంచంలోనే అయిదో ఉత్తమ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్న మోదీ రానున్న కొన్నేళ్లలోనే మరింత పైకి దూసుకుపోతామన్నారు.

డి మానిటైజేషన్ నేపథ్యంలో డిజిటల్ ఎకానమీలో దూసుకుపోయిన భారత్ కరోనా సమయంలో తన సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. భారతీయులకు రక్షణ కవచాన్ని అందించడంతో పాటు ఎన్నో ప్రపంచ దేశాలకు వ్యాక్సీన్లు అందించిన ఘనత మనదే అన్నారు.



డిజిటల్ ఎకానమీ.. కరోనా కట్టడిలో విజయంతో 140 కోట్ల మంది భారతీయులకు ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందననారు. 2014కి ముందు పదేళ్ల యూపీయే పాలనలో 300 బిలియన్ డాలర్ల మేరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశానికితరలి వస్తే.. తమ పదేళ్ల










పాలనలో అది 640 బిలియన్ డాలర్ల స్థాయికి పెంచామని

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది


అన్నారు. అది తిరుగులేని విజయమని చెప్పారు. గతంలో మ్యుచువల్ ఫండ్స్‌లో 9లక్షల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులు పెడితే ప్రభుత్వంపై నమ్మకంతో ఇపుడది 52 లక్షల కోట్ల రూపాయల మేరకు పెరిగిందన్నారు.







అంకిత భావం..చిత్తశుద్ధి నిజాయితీ ఉంటే ప్రపంచంలో అసాధ్యం అన్నదంటూఏదీ ఉండదన్నారు మోదీ. దేశంలో కాంగ్రెస్ హయాంలో ప్రారంభోత్సవాలు జరుపుకుని ఏళ్ల తరబడి పూర్తికాని ఎన్నో ప్రాజెక్టులను 2014లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా పూర్తి చేసి జాతికి అంకితం చేశామన్నారు మోదీ. 1960లో భారత తొలి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేసిన సర్దార్ సరోవర్ డ్యాం ప్రాజెక్టు 2014 వరకు అతీ గతీ లేకుండా అలాగే ఉండిపోయిందని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు.



# అసాధ్యమన్నది

# నా డిక్షనరీలోనే లేదన్న మోదీ

## దశాబ్దాల తరబడి నాన్చిన ప్రాజెక్టులను తామే పూర్తి చేశామని వెల్లడి









ఆ ప్రాజెక్టును తాను ప్రధాని అయ్యాక కేవలం మూడేళ్లలో పూర్తి చేసి 2017లో జాతికి అంకితం చేశామన్నారు. మహారాష్ట్రలో ఎనభైలలో ప్రారంభమైన కృష్ణా కొయినా ప్రాజెక్టును 2014లో తాను అధికారంలోకి వచ్చిన తర్వాతనే పూర్తి చేశామన్నారు.2002లో ప్రారంభించిన అటల్ టన్నెల్ కూడా తామే పూర్తి చేశామన్నారు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది










ఇలా కనీసం 500కి
పైగా  గత పాలకులు
శంకుస్థాపనలకు పరిమితం చేసిన
ప్రాజెక్టులన్నింటికీ తన పదేళ్ల కాలంలోనే
మోక్షం లభించిందని..ఇది అద్భుత విజయమని
అన్నారు. పార్లమెంటు కొత్త భవనాన్ని
2020లో ప్రారంభించి 2023లో పూర్తి
చేసి జాతికి అంకితం
చేశామన్నారు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది








# పదేళ్ల బిజెపి పాలనలో ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారత్






S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



లక్షద్వీప్‌లో సముద్ర గర్భంలో ఆప్టిక్ ఫైబర్ నెట్ కేబుల్ ప్రాజెక్టును 2020లో మొదలు పెట్టి రికార్డు సమయంలో పూర్తి చేయగలిగామన్నారు. వారణాసి కారిడార్‌ను 2021లో మొదలు పెట్టి పూర్తి చేసేశామన్నారు. దేశంలోనే అతి పెద్ద కేబుల్ వంతెన అయిన సుదర్శన సేతును ద్వారకా వద్ద జాతికి అంకితం చేశామన్నారు.





S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

## రోజుకు రెండు కాలేజీలు..

# వారానికొక యూనివర్శిటీ

### గతంలో ఎన్నడూ లేని విధంగా పరుగులు పెడుతోన్న ప్రగతి

ఆరు దశాబ్ధాల్లో కాంగ్రెస్ నత్తనడకన సాగించిన అభివృద్ధిని తమ హయాంలో రాకెట్ వేగంతో ముందుకు తీసుకుపోతున్నామన్నారు. అదీ ఇదీ అని కాదు అన్ని





రంగాల్లోనూగతానికీ ఇప్పటికీ పోలికే లేదన్నారాయన. 27రాష్ట్రాల్లో 554 రైల్వే స్టేషన్లను 40 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఒకే సారి ఆధునికీకరిస్తున్నామన్నారు. గడచిన పదేళ్ల వ్యవధిలోనే ఏకంగా 17 లక్షల కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టుల పనితీరును సమీక్షించామన్నారు.





దేశంలో
ప్రతీ రోజూ రెండు కాలేజీలు కొత్తగా నిర్మితమవుతున్నాయన్నారు. ప్రతీ వారానికి ఒక కొత్త యూనివర్శిటీ ఆవష్కృతమవుతోందన్నారు. ప్రతీ రోజూ కొత్తగా 55 పేటెంట్లు జారీ అవుతున్నాయని 600కి పైగా కొత్త ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. రోజూ లక్షన్నర మందికి ముద్ర లోన్స్ అందుతున్నాయన్నారు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది










S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




రోజూ కొత్తగా 37 స్టార్టప్ కంపెనీలు పురుడు పోసుకుంటున్నాయన్నారు. నిత్యం 16 వేల కోట్ల రూపాయల మేరకు యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. రోజూ కొత్తగా 14 కిలోమీటర్ల నిడివిలో








రైల్వే లైను నిర్మితం అవుతోందన్నారు.



# మోదీ సారధ్యంలో ప్రపంచానికి
# బాస్‌గా ఎదుగుతోన్న భారత్

పేదలకు రోజుకి 50వేల కొత్త వంట గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నామన్నారు. ప్రతీ సెకనుకు ఒక నల్లా కనెక్షన్ అందిస్తున్నామన్నారు. రోజూ 75వేల మందిని పేదరికం నుంచి బయటకు తెస్తున్నామన్నారు. పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు.

stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది









# దేశం ఆలోచనలు మార్చడం ద్వారా
# గ్రామీణ భారతంలో వెలుగులు

**ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పి సంతృప్తి దిశగా అడుగులు**

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

2014లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఓటు బ్యాంకు రాజకీయాలకు వీడ్కోలు పలికామన్నారు. ప్రతీ ఒక్కరూ సంతృప్తిగా ఉండేలా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. విప్లవాత్మక








మార్పులతో పాటు ప్రతీ ఇంటికీ సంక్షేమం అందించామన్నారు. ఈ కారణంగానే గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి పెరిగిందని వారి జీవితాల్లో కొత్త కాంతులు వచ్చాయని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామన్నారు.కాంగ్రెస్ పాలకులు ప్రజల్లో అభద్రతాభావాన్ని పెంచి ఓటు బ్యాంకు రాజకీయాలకు తెగబడేవారని ఆరోపించారు. దేశాన్ని ప్రగతి వైపు నడిపించాలనే ఆర్టికల్ 370ని రద్దు చేశామన్నారు.










ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది















రామ మందిరాన్ని పూర్తి చేశామన్నారు. స్పేస్ నుండి సెమీ కండక్టర్ల తయారీ వరకు ప్రపంచ దేశాలకు భారత్ సవాల్ విసురుతోందని... యూరప్ దేశాలను వెనక్కి నెట్టి దూసుకుపోతోందని అన్నారు. గ్రీన్ ఎనర్జీలో ప్రపంచానికి భారతే గురు పాత్ర పోషిస్తోందన్నారు.కృత్రిమ మేధలో ప్రపంచానికి మనమే బాస్ అన్నారు. 5జి టెక్నాలజీలో యూరప్ ను ఎప్పుడో దాటిపోయామన్నారు. యావత్ ప్రపంచానికి భారతే భవిష్యత్తు అన్నారు నరేంద్ర మోదీ.








# రాబోయేది మేమే..

# దేశానికి ఇక ఉజ్వల భవితే



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

రానున్న జూన్ లో భారత దేశంలో ఎన్డీయే త్రీ పాలన మొదలవుతుందని నరేంద్ర మోదీ రెట్టించిన ఆత్మవిశ్వాసంతో చెప్పారు. జూన్ నుండి రానున్న అయిదేళ్ల పాటు భారత్ ను వికాసం వైపు పరుగులు పెట్టిస్తామన్నారు. ప్రపంచం అంతా భారత్ తో కలిసి అడుగులు వేయాలని చూస్తోందన్నారు. భారత్ నాయకత్వం వహించే రోజు దూరంలో లేదన్నారు. చంద్రుడిపై మనం ఎగరేసిన జెండా రెప రెప లాడుతూనే ఉంటుందన్నారు. అంతరిక్షంలో మనకి పోటీ ఇచ్చే వారే భవిష్యత్తులో ఉండరన్నారు. 140కోట్ల మంది జీవన ప్రమాణాలు మరింతగా పెంచుతామని భరోసా ఇచ్చారు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405